
అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 86 | గురువారం 25 జూన్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# దేశ భవిష్యత్‌కు నదుల అనుసంధానం అవసరం

గంగా--కావేరి నదులను అనుసంధానించాలి.. ఏపీ,కర్ణాటక, తెలంగాణా సీఎంల సమావేశం ఓ చారిత్రాత్మకం

కర్ణాటకలోని హోసపేట బహిరంగసభలో సీఎం చంద్రబాబు.. జల వివాదాలను పరిష్కరించుకుందాం: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్, కర్ణాటక, తెలంగాణ సీఎంలతో కలిసి క్రస్ట్ గేట్లు ప్రారంభించిన సీఎం





**(అంకుశం, హోసపేట, జూన్ 25):**

గంగా – కావేరి నదులను అనుసంధానించాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రం హోసపేట సమీపంలో ఉన్న తుంగభద్ర డ్యాంకు నూతనంగా ఏర్పాటు చేసిన క్రస్ట్ గేట్లను సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం డీకే శివకుమార్, కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతత్వంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి తుంగభద్ర ప్రాంత రైతుల ప్రయోజనాలపై చర్చించడం చారిత్రాత్మక ఘట్టం. 2024 ఆగస్టులో తుంగభద్ర ప్రాజెక్టులో 19వ నెంబరు గేటు కొట్టుకుపోవటంతో తక్షణం స్పందించి స్టాప్ లాక్ గేట్ అమర్చామని అన్నారు. ప్రాజెక్టు మరమ్మతులో భాగంగా రూ.51 కోట్ల వ్యయంతో మొత్తం 33 కొత్త గేట్లను ఏపీ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వీటిని ఏర్పాటు చేశామన్నారు. తుంగ భద్ర డ్యామ్ లోని సీఎం చంద్రబాబు 19వ నెంబరు గేటు, కర్ణాటక ముఖ్యమంత్రి 18వ గేటును, కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ 17వ గేటును, అలాగే 20 గేటును - మిగతా2లో

# యువతను మాదకద్రవ్యాల నుంచి రక్షించాలి

## హోం మంత్రి వంగలపూడి అనిత



**(అంకుశం, అమరావతి, జూన్ 25):**

యువతను మాదకద్రవ్యాల వ్యసనం అనే ప్రమాదం నుండి రక్షించాల్సిన అత్యవసర అవసరం ఉందని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వ్యసనం కేవలం సామాజిక సమస్య మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తుకు తీవ్రమైన ముప్పని, ఇది యువతలోని ప్రతిభ, ఆరోగ్యం మరియు ఆశయాలను నాశనం చేస్తుందని అన్నారు. విఐటి--ఏపీ విశ్వవిద్యాలయంలో ఈగల్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల నియంత్రణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న కఠిన చర్యలను ప్రశంసిస్తూ, రాష్ట్రం సాధించిన "జీరో గంజాయి సాగు" విజయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. అక్రమ గంజాయి సాగు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా నెట్‌వర్క్‌ల నిర్మూలనలో ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ, ముఖ్యంగా ఈగల్ బందాలు నిరంతరం చేస్తున్న కషిని ఆమె అభినందించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగ చరిత్రను ప్రస్తావిస్తూ, 1980ల కాలంలో ప్రపంచవ్యాప్తంగా ఈ సమస్య వేగంగా విస్తరించిందని, అప్పటి నుండి సమాజాలకు పెద్ద సవాలుగా మారిందని మంత్రి పేర్కొన్నారు. - మిగతా2లో

# మీరు ఇవ్వరు విద్యార్థుల నుంచి వసూలు చేసుకోనివ్వరా

- హైకోర్టులో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలకు స్వల్ప ఊరట
- ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9లోని కొన్ని నిబంధనలపై హైకోర్టు స్టే
- వచ్చే మంగళవారం వరకు స్టే విధిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు




**హైదరాబాద్**

తెలంగాణ హైకోర్టులో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలకు స్వల్ప ఊరట లభించింది. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9లోని కొన్ని నిబంధనలపై హైకోర్టు స్టే విధించింది. విద్యార్థుల నుంచి ఫీజు వసూలు చేయవద్దని - మిగతా3లో

# ధ్వజారోహణంతో కురుక్షేత్రలో శ్రీవారి బ్రహ్మోత్సవ వైభవారంభం

## గోవింద నామస్మరణల మధ్య ఆధ్యాత్మిక శోభ

## జూలై 4న పుష్పయాగంతో ఉత్సవాలకు ముగింపు



**అంకుశం న్యూస్ తిరుపతి జూన్ 25**

హర్యానా రాష్ట్రంలోని పుణ్యక్షేత్రమైన కురుక్షేత్రలో వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ధ్వజారోహణ మహోత్సవంతో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదఘోషలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణల నడుమ ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు పాంచరాత్ర ఆగమోక్త విధానంలో ధ్వజారోహణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు అధికారిక శ్రీకారం చుట్టగా, భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. బ్రహ్మోత్సవాల విశేషాలు - మిగతా2లో

# యువతకు క్షమాపణ చెప్పి వెంటనే రాజీనామా చేయాలి

కేంద్ర ప్రభుత్వ తీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశవ్యాప్తంగా పదేపదే ప్రశ్నాపత్రాల లీకేజీలు జరుగుతున్నాయని, విద్యా వ్యవస్థలోని లోపాల కారణంగా కోట్లాది మంది యువత భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆరోపించారు. తమ హక్కులు, నిష్పక్షపాత పరీక్షలు కోసం గళం విప్పుతున్న విద్యార్థులను ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంటోందని మండిపడ్డారు. అధికార అహంకారంతో వ్యవహరిస్తున్న ప్రభుత్వం, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిందిపోయి, బదులుగా వారినే విమర్శిస్తోందని అన్నారు. సురక్షితమైన భవిష్యత్తు కోసం నిరసనలు తెలుపుతున్న విద్యార్థులను విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ 'ఉగ్రవాదులు'గా ముద్ర వేసే స్థాయికి వెళ్లడం బాధాకరమన్నారు. అయితే, తమ భవిష్యత్తు కోసం నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులను అవమానించేలా వ్యాఖ్యలు చేసినందుకుగానూ, దేశ యువతకు వెంటనే క్షమాపణ చెప్పి, తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గురువారం సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ఆయన పోస్టు చేశారు. "ఎవరి వైఫల్యాల వల్ల ఇన్ని పేపర్ లీక్‌లు జరిగాయో, ఎవరి హయాంలో 20 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారో, లక్షలాది మంది యువత భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిందో ఆలోచించండి. అలాంటి వారే ఇప్పుడు బాధిత విద్యార్థులను, వారి తరఫున మాట్లాడుతున్న వారిని 'ఉగ్రవాదులు' అని ముద్ర వేస్తున్నారు. విద్యార్థులను అవమానించినందుకు గానూ దేశంలోని కోట్లాది మంది యువతకు వెంటనే క్షమాపణ చెప్పాలి. అలాగే, విద్యా వ్యవస్థలో జరిగిన వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి. నన్ను ఎంత విమర్శించినా నేను పట్టించుకోను. కానీ ప్రతి విద్యార్థికి అందుబాటు ధరలో నాణ్యమైన విద్య, నిష్పక్షపాత పరీక్షలు అందే వరకు నా పోరాటం కొనసాగుతుంది."




**'ప్రశ్నించిన వారు దేశద్రోహులు'**

అయితే, ఇలా జరగడం ఇదేమీ మొదటి సారి కాదని రాహుల్? గాంధీ అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులను, గతంలో 'పరాన్నజీవులు'గా పిలిచారని చెప్పారు. అంతే కాకుండా ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని 'దేశద్రోహులు'గా ముద్రవేశారని పేర్కొన్నారు. ఇప్పుడు యువతను కూడా అదే విధంగా లక్ష్యంగా చేసుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై ముద్రలు వేయడమే బీజేపీ ప్రభుత్వానికి అలవాటేనని ఆరోపించారు. అలాగే విద్యా వ్యవస్థ ప్రస్తుతం దోపిడీ దందాగా మారిందని ఆయన ఆరోపించారు.

**స్పందించిన సీజేపీ**

ఇదిలా ఉండగా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన వ్యాఖ్యలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కూడా తీవ్రంగా స్పందించారు. విద్యార్థుల ఆందోళనలకు సంబంధించి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన వ్యాఖ్యల వీడియోను 'ఎక్స్' వేదికగా పంచుకున్న ఆయన, విద్యార్థుల సమస్యలను ప్రస్తావిస్తున్న వారిపై ఇలాంటి ఆరోపణలు చేయడం బాధ్యతాయుతమైన వైఖరి కాదని విమర్శించారు. "బలవన్మరణాలకు పాల్పడిన విద్యార్థులకు న్యాయం చేయాలని మేం డిమాండ్ చేస్తున్నాం. అలాంటి సమయంలో సీజేపీని 'ఉగ్రవాదుల బి-టీమ్'గా అభివర్ణిస్తున్నారు. విద్యార్థుల ఆందోళనలకు మద్దతు ఇస్తున్న వారిని లక్ష్యంగా చేసుకోవడం సరికాదు. విద్యార్థుల సమస్యలను వినాల్సిన విద్యాశాఖ మంత్రి, వారిపై విమర్శలు చేయడం బాధాకరం." కాగా, తన రాజీనామాను కోరుతూ జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న నిరసనలను 'విద్రోహ శక్తుల బి-టీమ్'గా ధర్మేంద్ర ప్రధాన్? అభివర్ణించారు. అనంతరం, ఈ వివాదం తలెత్తింది. "ప్రజాస్వామ్యంలో తిరస్కరణకు గురైన వారు మారువేషంలో వచ్చి ఇప్పుడు వ్యవస్థపై పగబట్టారు. దేశాన్ని విభజించాలనుకునే వారి కోసం వీరు నినాదాలు చేస్తున్నారు" అని ధర్మేంద్ర వ్యాఖ్యానించారు.

# అంతర్జాతీయ విమానాల్లో 'హబ్ అండ్ స్పోక్' మోడల్

దేశాన్ని ప్రపంచ విమానయాన కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రారంభించిన 'హబ్ అండ్ స్పోక్' మోడల్ సేవలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు శ్రీకారం చుట్టారు. ఈ మోడల్ కింద తొలి విమాన సేవలను గురువారం ఉత్తర్?ప్రదేశ్?లోని వారణాసి నుంచి ప్రారంభించారు. వచ్చే ఆరు వారాల్లో మరో ఆరు భారతీయ నగరాలకు విమాన సేవలను విస్తరించనున్నట్లు ప్రకటించారు. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ, 'హబ్ అండ్ స్పోక్' మోడల్ దేశంలోని ప్రాంతాలను ప్రపంచ అవకాశాలకు మరింత చేరువ చేస్తుందని అన్నారు. ఈ విధానం వల్ల ప్రయాణికుల ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, చిన్న నగరాలకు కూడా ప్రపంచ స్థాయి అనుసంధానం లభిస్తుందని పేర్కొన్నారు.

**'విమానాశ్రయాలపై ఒత్తిడి తగ్గుతుంది'**

ఈ మోడల్ వల్ల ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను మరింత సమర్థంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని ప్రధాని మోదీ చెప్పారు. విమానాల వినియోగ సామర్థ్యం పెరగడంతో పాటు, ప్రధాన విమానాశ్రయాలపై ఉన్న రద్దీ కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. అత్యంత ముఖ్యంగా, దేశంలోని మరిన్ని ప్రాంతాలను ప్రపంచ అవకాశాలకు దగ్గర చేస్తుందని ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు. ఈ కొత్త మోడల్ కింద తొలి సేవలు ప్రారంభమైన వారణాసికి ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత పురాతన జీవన నగరాల్లో ఒకటైన వారణాసి భారతీయ నాగరికతకు ప్రతీక అని పేర్కొన్నారు. అభివృద్ధి, వారసత్వం రెండింటినీ సమన్వయం చేస్తూ ముందుకు సాగాలన్న తమ దృక్పథానికి వారణాసి ప్రతిబింబమని చెప్పారు. మెరుగైన విమాన అనుసంధానం



ద్వారా ఈ నగరం ప్రపంచంతో మరింత బలమైన సంబంధాలను ఏర్పరుచుకుంటూనే తన ప్రత్యేకతను కాపాడుకుంటుందని పేర్కొన్నారు.

**'ఈజీ కనెక్ట్' పేరుతో తొలి సేవలు**

ఎయిర్?ఇండియా 'ఈజీ కనెక్ట్' పేరుతో ఈ ప్రత్యేక సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. తొలి విమానం ఏఐ1111 ఉదయం 9.30 గంటలకు వారణాసి నుంచి బయలుదేరింది. ఈ విమానం ద్వారా దిల్లీకి చేరుకున్న ప్రయాణికులు అక్కడి నుంచి దుబాయ్, కొలంబో, జెడ్డా, రియాద్, ఫుకెట్ సహా తొమ్మిది అంతర్జాతీయ గమ్యస్థానాలకు ప్రయాణించే అవకాశం కల్పించారు. ఈ మోడల్ ద్వారా చిన్న నగరాల నుంచి వచ్చే ప్రయాణికులు ముందుగా దిల్లీ వంటి ప్రధాన హబ్ విమానాశ్రయాలకు చేరుకుని, అక్కడి నుంచి విదేశీ గమ్యస్థానాలకు సులభంగా వెళ్లగలుగుతారు.

**ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు**

'ఈజీ కనెక్ట్' మోడల్‌లో ప్రయాణికులు తమ ప్రయాణం ప్రారంభమైన నగరంలోనే బ్యాగేజీ (లగేజీ) చెక్-ఇన్, ఇమ్మిగ్రేషన్ ప్రక్రియలను పూర్తి చేసుకునే అవకాశం ఉంటుంది. దీంతో మధ్యలో హబ్ విమానాశ్రయాల్లో తిరిగి ఈ ప్రక్రియలను నిర్వహించాల్సిన అవసరం ఉండదు. దీని వల్ల ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన అనుభవం లభిస్తుందని అధికారులు తెలిపారు. దీంతో ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన అనుభవం లభిస్తుందని అధికారులు చెబుతున్నారు.

**మరిన్ని నగరాలకు విస్తరణ**

రానున్న నెలల్లో అమృత్‌సర్, అహ్మదాబాద్, కొచ్చి, గోవా, హైదరాబాద్, చెన్నై నగరాలకు కూడా 'ఈజీ కనెక్ట్' సేవలను విస్తరించనున్నట్లు ఎయిర్?లైన్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ క్యాంప్?బెల్ విల్సన్? తెలిపారు. ఈ సేవల ద్వారా ప్రధాన హబ్ నగరాల వెలుపల ఉన్న ప్రయాణికులకు అంతర్జాతీయ ప్రయాణం మరింత సులభం కానుంది. ప్రపంచంలోనే వేగంగా ఎదుగుతున్న విమానయాన మార్కెట్లలో భారత్ ఒకటి. ఈ నేపథ్యంలో చిన్న నగరాలను అంతర్జాతీయ గమ్యస్థానాలతో అనుసంధానం చేయడం ద్వారా దేశాన్ని ప్రపంచ విమానయాన కేంద్రంగా తీర్చిదిద్దాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**చిన్న నగరాల అభివృద్ధికి దోహదం**

పౌర విమానయాన శాఖ కార్యదర్శి సమీర్ కుమార్ సిన్హా మాట్లాడుతూ, ఈ మోడల్ రెండో, మూడో శ్రేణి నగరాలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని చెప్పారు. మెరుగైన అంతర్జాతీయ అనుసంధానం వల్ల కొత్త పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. వాణిజ్యం, పర్యాటకం, విద్య, వైద్య రంగాలకు కూడా ఈ మోడల్ ఊతమిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# పాస్‌పోర్ట్‌ను ఎప్పుడూ పౌరసత్వానికి ప్రూఫ్‌గా పరిగణించలేదు

పాస్‌పోర్ట్‌ను ఎప్పుడూ పౌరసత్వానికి ప్రూఫ్‌గా పరిగణించలేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. గత 12 ఏళ్లలో పాస్‌పోర్ట్‌ను ప్రూఫ్‌గా పరిగణించే ఏ నిర్ణయం తీసుకోలేదని పేర్కొంది. దేశ పౌరులు కాని వారికి పాస్‌పోర్ట్‌లు జారీ చేసే వెసులుబాటు పాస్‌పోర్ట్స్ చట్టం-1967లో ఉందని వెల్లడించింది. అలాగే పాస్‌పోర్ట్ కలిగి ఉండటం పౌరసత్వాన్ని నిర్ధరించదని 2013లో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పులు స్పష్టం చేశాయని తెలిపింది. ఈ మేరకు కేంద్ర సర్కార్ ప్రకటన విడుదల చేసింది. భారత పాస్‌పోర్ట్ ప్రధానంగా ఒక ప్రయాణ పత్రం మాత్రమేనని, దానిని పౌరసత్వానికి ప్రూఫ్‌గా పరిగణించరాదని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) సీనియర్ అధికారి ఒకరు బుధవారం వ్యాఖ్యానించారు. పత్రాలను విస్తృతంగా ధ్రువీకరించి, పరిశీలించిన తర్వాతే పాస్‌పోర్ట్ జారీ చేస్తారని, అయితే దాని ప్రాథమిక ఉద్దేశ్యం అంతర్జాతీయ ప్రయాణాన్ని సులభతరం చేయడం, విదేశాల్లో పాస్‌పోర్ట్ హోల్డర్ జాతీయతను నిర్ధరించడమని పేర్కొన్నారు. జూన్ 24న 14వ పాస్‌పోర్ట్ సేవా దివస్ సందర్భంగా ఎంఈఏ అధికారి ఈ మేరకు మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై తీవ్ర వివాదం చెలరేగింది. ఈ నేపథ్యంలో తాజాగా కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది.

పాస్‌పోర్ట్‌ను పౌరసత్వానికి ప్రూఫ్‌గా పరిగణించలేమన్న విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటనపై రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ మండిపడ్డారు. అలాంటప్పుడు ఏ పత్రం పౌరసత్వానికి రుజువుగా నిలుస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. " భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ జూన్ 24న పాస్‌పోర్ట్ ఒక ప్రయాణ పత్రం మాత్రమే, పౌరసత్వానికి ప్రూఫ్ కాదని చెబుతోంది. అలాంటప్పుడు ఏ పత్రం పౌరసత్వానికి అసలైన ప్రూఫ్? బీఎల్‌ఓ నా పౌరసత్వాన్ని అనుమానించవచ్చు. నా ఓటును నాకు దూరం చేయవచ్చు. ఫలితంగా ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుంది" అని ఎక్స్‌లో కపిల్ సిబల్ పోస్ట్ పెట్టారు.

**న్యాయస్థానాలు ఇదే విషయాన్ని పలుమార్లు చెప్పాయ్ : బీజేపీ నేత మాలవీయ**

మరోవైపు ఈ వివాదంపై బీజేపీ నేత అమిత్ మాలవీయ స్పందించారు. పాస్‌పోర్ట్‌ల విషయంలో విదేశాంగ మంత్రిత్వ శాఖ కొత్త విధానాన్ని ప్రకటించలేదని స్పష్టం చేశారు. అంతకుముందు నుంచి ఉన్న చట్టపరమైన స్థితిని పునరుద్ఘాటించిందని పేర్కొన్నారు. పాస్‌పోర్ట్ పౌరసత్వానికి నిర్ణయాత్మకమైన రుజువు కాదని భారతీయ న్యాయస్థానాలు పదేపదే తీర్పులిచ్చాయని, 2013 బాంబే హైకోర్టు తీర్పును పరిశీలించాలని కోరారు. దేశంలో జనన ధ్రువీకరణ పత్రాలు, తల్లిదండ్రుల పౌరసత్వ రికార్డులు, పాఠశాల రికార్డులు, ఓటర్ల జాబితా వివరాలు, ప్రభుత్వ సేవా రికార్డులు, భూమి, నివాస రికార్డులు సహా అనేక రికార్డుల కలయిక ద్వారా పౌరసత్వం నిర్ధారణ అవుతుందన్నారు. "1967 పాస్‌పోర్ట్ చట్టం ప్రకారం నిర్దిష్ట పరిస్థితుల్లో పౌరుడు కాని వారికి కూడా పాస్‌పోర్ట్ జారీ చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది. అందువల్ల పాస్‌పోర్ట్ కలిగి ఉండటాన్ని పౌరసత్వానికి నిర్ణయాత్మకమైన రుజువుగా పరిగణించలేమని చట్టంలో ఉంది. ఈ వ్యత్యాసం వివాదాస్పదమైనది కాదు. పాస్‌పోర్ట్ ఒక ముఖ్యమైన గుర్తింపు, ప్రయాణ పత్రం. కానీ పౌరసత్వం అనేది రాజ్యాంగం, పౌరసత్వ చట్టం నుంచి వస్తుంది తప్ప, ప్రభుత్వం జారీ చేసిన ఏదో ఒక పత్రాన్ని కలిగి ఉండటం నుంచి రాదు" అని అమిత్ మాలవీయ స్పష్టం చేశారు.

**కేంద్రంపై ఆదిత్య ఠాక్రే ఫైర్**

అలాగే పాస్‌పోర్ట్ వివాదంపై శివసేన (యూబీటీ) నాయకుడు, మహారాష్ట్ర మాజీ మంత్రి ఆదిత్య ఠాక్రే స్పందించారు. పోలీసుల ధ్రువీకరణ, విస్తృతమైన తనిఖీల తర్వాత మాత్రమే పాస్‌పోర్ట్‌లు జారీ చేస్తారని తెలిపారు. అయితే విదేశాంగ శాఖ బుధవారం చేసిన ప్రకటన అంతర్జాతీయంగా భారతీయ పాస్‌పోర్ట్‌ల హోదాపై గందరగోళాన్ని సృష్టించే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే చాలా గందరగోళంగా ఉన్న భారత విదేశాంగ విధానాన్ని మించి, విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇంకెంత అసంబద్ధంగా మారగలదు? అని ఎద్దేవా చేశారు.

**ఇది చాలా విడ్డూరంగా ఉంది : జావేద్ అక్తర్**

మరోవైపు ఈ వివాదంపై ప్రముఖ రచయిత జావేద్ అక్తర్ కీలక వ్యాఖ్యలు చేశారు. "పాస్‌పోర్ట్ అనేది కేవలం ప్రయాణానికి సంబంధించిన పత్రం మాత్రమేనని, అది పౌరసత్వానికి రుజువు కాదని విదేశీ వ్యవహారాల శాఖ చెబుతోంది. నిజంగానా? అంటే, ఒక వ్యక్తి భారతీయ పౌరుడేనని పూర్తిగా నిర్ధారించుకోకుండానే ఈ ప్రయాణ పత్రాన్ని జారీ చేస్తున్నారా? ఇది చాలా విడ్డూరంగా ఉంది" అని జావేద్ అక్తర్ పేర్కొన్నారు.

## దేశ భవిష్యత్‌కు నదుల అనుసంధానం అవసరం

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముందు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతత్వంలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తుంగభద్ర ప్రాజెక్టు, జలాల వినియోగంపై సమావేశమయ్యారు. మూడు రాష్ట్రాల ప్రయోజనాలపై నలుగురు నేతలు విస్తతంగా చర్చించారు. 2024లో 19వ గేట్ కొట్టుకుపోయినప్పుడు స్టాప్ లాక్ గేట్ ఏర్పాటు చేసి నీటి వధాను అరికట్టామని, ప్రస్తుతం 33 క్రస్ట్ గేట్లను పునరుద్ధరించి ప్రాజెక్టును మరింత బలోపేతం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేశాయని వెల్లడించారు. 'తుంగభద్ర నది చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను గుర్తుచేశారు. విజయనగర సామ్రాజ్యానికి, హంపీకి తుంగభద్ర నది సహజ రక్షణ కవచంగా నిలిచిందన్నారు. జోగులాంబ ఆలయం, హంపీ విరూపాక్ష ఆలయం, మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం వంటి పుణ్యక్షేత్రాలు ఈ నదీ తీరానే వెలిశాయని సీఎం పేర్కొన్నారు. తుంగభద్ర నది ఒడ్డున.. బళ్లారి వేదికగా జరిగిన ఈ సమావేశం అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదానికి శాశ్వత పరిష్కారం చూపిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. తక్కువ మాట్లాడటం. అత్యంత వేగంగా పనిచేయడం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ ప్రత్యేకత. అలాంటి వ్యక్తి.. కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రిగా ఉండటంతో ఏపీ, తెలంగాణ, కర్ణాటకలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని సంపూర్ణంగా విశ్వసిస్తున్నా. నీటి సమస్యలు పరిష్కరించకపోవడంతో నీరంతా సముద్రంలో కలుస్తున్నాయి. ఈ సమావేశానికి ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, తెలంగాణా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా మూడు రాష్ట్రాల స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## ధ్వజారోహణంతో కురుక్షేత్రలో శ్రీవారి బ్రహ్మోత్సవ వైభవారంభం

-మొదటిపేజీ తరువాయి

జూన్ 25 -- పెద్దశేష వాహనం
జూన్ 26 -- చిన్నశేష వాహనం, హంస వాహనం
జూన్ 27 -- సింహ వాహనం, ముత్యపుపందిరి వాహనం
జూన్ 28 -- కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనం
జూన్ 29 -- మోహినీ అవతారం, శ్రీదేవి-భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి కల్యాణోత్సవం, గరుడ వాహనసేవ
జూన్ 30 -- హనుమంత వాహనం, గజ వాహనం
జూలై 1 -- సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనం
జూలై 2 -- రథోత్సవం, అశ్వ వాహనం
జూలై 3 -- చక్రస్నానం, ధ్వజావరోహణం

జూన్ 29న ఉదయం మోహినీ అవతారంలో స్వామివారు భక్తులకు దర్శనమివ్వనుండగా, సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు కల్యాణోత్సవం వైభవంగా నిర్వహిస్తారు. అనంతరం గరుడ వాహనసేవ జరగనుంది.

జూలై 3న పవిత్ర చక్రస్నానం, ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

జూలై 4న పుష్పయాగం

బ్రహ్మోత్సవాల అనంతరం జూలై 4న సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీవారికి పుష్పయాగం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమంలో టీటీడీ ఏఈవో బాలరాజు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌రెడ్డి, అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువతను మాదకద్రవ్యాల నుంచి రక్షించాలి

-మొదటిపేజీ తరువాయి

ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ, మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో 'జీరో గంజాయి సాగు' సాధన నిరంతర అమలు చర్యలు, నిఘా ఆధారిత ఆపరేషన్లు మరియు ప్రజల భాగస్వామ్య ఫలితం. మా లక్ష్యం కేవలం చట్ట అమలు మాత్రమే కాదు; యువత జీవితాలను రక్షించడం, సమాజంలో అవగాహన పెంపొందించడం, భవిష్యత్ తరాలను మాదకద్రవ్యాల ముప్పు నుండి కాపాడడం కూడా అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఈగల్ సెల్ ఎస్పీ నాగేశ్ బాబు, ఈగల్ సెల్ ఎస్పీ శస్వరూపారాణి, విఐటి--ఏపీ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ జగదీష్ చంద్ర, ఖదీర్ పాషా డిప్యూటీ డైరెక్టర్ (స్టూడెంట్ వెల్ఫేర్) తదితరులు పాల్గొన్నారు.

## చైనా లక్ష్యంగా భారత్ కొత్త వ్యూహం..

భారత సైనిక ఆధునికీకరణ కొత్త దశకు చేరుకుంటోంది. ఒకప్పుడు ప్రధానంగా పాకిస్థాన్‌ను దృష్టిలో పెట్టుకుని రక్షణ వ్యూహాలను రూపొందించిన భారత్.. ఇప్పుడు చైనా నుంచి ఎదురవుతున్న సవాళ్లపై మరింత దృష్టి సారిస్తోంది. ముఖ్యంగా వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగల దీర్ఘశ్రేణి క్షిపణులు, అధునాతన ఆయుధ వ్యవస్థల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోంది. అంతర్జాతీయ పరిశోధనా సంస్థ SIPRI తాజా నివేదిక ప్రకారం.. చైనా సైనిక శక్తి పెరుగుతుండటం, పాక్‌తో దాని వ్యూహాత్మక భాగస్వామ్యం బలపడటం భారత్ రక్షణ ప్రణాళికలపై ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో దూరప్రాంతాల్లోని లక్ష్యాలను కచ్చితంగా ఛేదించే సామర్థ్యాలను భారత్ వేగంగా పెంచుకుంటోంది. గతంలో సుమారు 2,000 కిలోమీటర్ల పరిధి ఉన్న అణ్వాయుధ సామర్థ్య క్షిపణులకే పరిమితమైంది. ఇప్పుడు 3,000 కిలోమీటర్లకు పైగా ప్రయాణించే క్షిపణులను సైన్యంలోకి తీసుకొస్తోంది. ఈ ఏడాది జనవరి నాటికి భారత్ వద్ద 24 అగ్ని-5 ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు ఉన్నట్లు నివేదిక పేర్కొంది. ఈ క్షిపణి సుమారు 5,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను చేరుకోగలదని అంచనా. ఆధునిక యుద్ధాల్లో డ్రోన్లు, సైబర్ దాడులు, కచ్చితమైన లక్ష్యఛేదన సామర్థ్యాల ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో భారత్ స్వదేశీ రక్షణ తయారీపై భారీగా పెట్టుబడులు పెడుతోంది. 2014-15లో రూ.46,400 కోట్లుగా ఉన్న దేశీయ రక్షణ ఉత్పత్తి విలువ.. 2024-25 నాటికి రూ.1.78 లక్షల కోట్లకు చేరుకుంది. రక్షణ ఎగుమతులు కూడా రికార్డు స్థాయిలో రూ.38,400 కోట్లకు పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా ఇటీవల చోటుచేసుకున్న యుద్ధాలు, ప్రాంతీయ ఘర్షణలు భారత్‌కు కొత్త పాఠాలు నేర్పాయని విశ్లేషకులు చెబుతున్నారు. దీంతో అధునాతన డ్రోన్లు, దీర్ఘశ్రేణి ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం బదిలీ ఆధారిత రక్షణ భాగస్వామ్యాలపై కేంద్రం మరింత దృష్టి పెడుతున్నట్లు నివేదిక పేర్కొంది.

## వెనిజులాలో భూకంప విలయం..

వరుస భూకంపాల ధాటికి వెనిజులాలో ఇప్పటి వరకు 164 మంది చనిపోయినట్లు గుర్తించారు. మరో 971 మంది తీవ్రంగా గాయపడ్డారు. భవనాల శిథిలాల కింద చాలా మంది చిక్కుకుపోయినట్లు అనుమానిస్తున్నారు. దీంతో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గత వందేళ్లలో ఆ దేశాన్ని తాకిన అత్యంత శక్తిమంతమైన భూకంపాల్లో ఇవి ఒకటిగా నమోదయ్యాయి. రాజధాని కారకాస్‌తో పాటు పలు రాష్ట్రాల్లో తీవ్ర నష్టం సంభవించింది. ముఖ్యంగా లా గ్వైరా ప్రాంతం అత్యంత ప్రభావితమైంది. డజన్ల కొద్దీ భవనాలు నేలమట్టమవగా, శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు సహాయక బృందాలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాయి. రాష్ట్ర టెలివిజన్ ప్రసారం చేసిన దృశ్యాల్లో శిథిలాల కింద చిక్కుకున్న ముగ్గురు చిన్నారులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చిన ఘటన కనిపించింది. భూకంపాల సమయంలో కారకాస్‌లో భవనాలు ఊగిపోవడంతో ప్రజలు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. పలుచోట్ల విద్యుత్, మొబైల్ సేవలు నిలిచిపోయాయి. ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయానికి కూడా నష్టం వాటిల్లడంతో విమాన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మెట్రో సేవలను నిలిపివేయగా, పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. అమెరికా భూకంప పరిశోధనా సంస్థ తెలిపిన వివరాల ప్రకారం మొదటి భూకంపం కారకాస్‌కు పశ్చిమాన ఉన్న మోరాన్ సమీపంలో సంభవించగా, కేవలం నిమిషం వ్యవధిలోనే మరో భారీ భూకంపం నమోదైంది. ఈ ప్రకంపనలు బ్రెజిల్, కొలంబియా వరకు అనిపించాయి. విపత్తు తీవ్రత దృష్ట్యా అమెరికా, మెక్సికో, ఖతార్, ఎల్‌సాల్వడార్ సహా పలు దేశాలు సహాయక బృందాలు, వైద్య సాయం పంపుతున్నాయి. ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని ప్రకటించి సహాయక చర్యలను ముమ్మరం చేసింది.

## రష్యాకు భారత పెట్రోల్..

ఉక్రెయిన్ డ్రోన్ దాడులతో చమురు శుద్ధి కేంద్రాలు దెబ్బతినడంతో రష్యాలో పెట్రోల్ కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు భారత్ నుంచి పెద్ద ఎత్తున

# చంద్రబాబు ఉంటేనే రాష్ట్రంలో అభివృద్ధి







- కూటమి రెండేళ్ల విజయోత్సవసభలో మంత్రి సత్య కుమార్, పరిటాల శ్రీరామ్
- ధర్మవరంలో ఘనంగా విజయోత్సవ సభ
- నాకు ధర్మవరంలో మొదట స్వాగతం పలికింది శ్రీరామ్ అన్నది మర్చిపోలేదు
- కూటమి మరో 15 ఏళ్లు అధికారంలో ఉంటుందన్న శ్రీరామ్

**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 25 :**కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉంటేనే, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్. ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ప్రధానమంత్రి మోడీ 12 ఏళ్ల పాలన ఏపీలో కూటమి రెండేళ్ల పాలన విజయోత్సవం సభ ధర్మవరంలో ఘనంగా జరిగింది. పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్, పరిటాల శ్రీరామ్, జనసేన నాయకుడు చిలకం మధుసూదన్ రెడ్డి తో పాటు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ... నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా 12 ఏళ్లలో సాధించిన విజయాలను వివరించారు. మోదీ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉంటున్నారన్నారు. దేశ సమగ్రత, సమైక్యత ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయట పడేసిన ఘనత ఒక్క ప్రధానమంత్రికే దక్కుతుందన్నారు. గతంలో ఆర్థిక ప్రగతి 19 శాతం ఉంటే 65 శాతానికి పెరిగిందని.. ఇది తాము చెప్పడం లేదని ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ నివేదికలు చెబుతున్నాయన్నారు. గతంలో ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు కూలిపోతుందో తెలిసే పరిస్థితి ఉండేదికాదన్నారు. కానీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం ముందుకెళ్తోతుందన్నారు. 4వ స్థానంలో ఉన్న ఇండియా రానున్న రోజుల్లో మూడవ స్థానానికి చేరుతుందన్నారు. 12 సంవత్సరాల్లో ఎక్కడా ఉగ్రదాడులు లేవని ఒకటి రెండు చోట్ల జరిగినా.. అవతల దేశంలోకి మన మన సైన్యం వెళ్లి ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసిందన్నారు. ప్రపంచ దేశాలకు ఒక గట్టి హెచ్చరికను కూడా ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో ఇచ్చామని గుర్తు చేశారు. అలాగే ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ కూడా గణనీయమైన ప్రగతి దిశగా పయనిస్తోందన్నారు. గతంలో కరోనా వైరస్ వచ్చినట్టుగానే 2019లో రాష్ట్రానికి వైసీపీ వచ్చిందని.. ఐదేళ్ల పాలనలో ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఎమెర్జెన్సీ పాలన నడిపించిన పార్టీ నుంచి పిల్ల పార్టీకి వచ్చిన వైసీపీ హయాంలో రాష్ట్రం ఎంతో వెనుకబడిందన్నారు. కూటమి ప్రభుత్వ రాకతో రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, మహిళల, రైతుల ఆర్థిక ప్రగతి వస్తే... వైసిపి హయాంలో కత్తులు, కొడవళ్లు, గొడ్డళ్లు గుండెపోట్లు, బూతు పురాణాలు, దౌర్జన్యాలు, బీసీలను నడిరోడ్లో చంపడం, ఎస్సీలను చంపి డోర్ డెలివరీ చేయడం, భూకబ్జాలు, పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకొని అరాచకాలు సృష్టించడం వంటివి వచ్చాయని అన్నారు. అందుకే ప్రజలు 151మధ్యలో ఉన్న 5ను తన్ని 11 స్థానాలకు పరిమితం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ఇప్పటికీ కుల రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఒక రౌడీషీటర్, 23 కేసులు ఉన్న వ్యక్తి కనిపించకుండా పోతే దానిపై కుల రాజకీయాలు చేస్తున్నారని, ఎవరైతే అత్యాచారాలు, హత్య కేసుల్లో నిందితులుగా ఉంటారో వారిని పరామర్శించేందుకు జగన్ వెళ్తున్నారంటే వారి పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చన్నారు. పైగా వైద్య ఆరోగ్యశాఖ సంబంధించి ఆరోగ్యశ్రీ ఎక్కడా అమలు కాలేదంటూ విమర్శలు చేస్తున్నారన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో 9వేల కోట్ల రూపాయలు ఆరోగ్యశ్రీ కోసం వెచ్చిస్తే.. రెండేళ్లలోనే 7వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు. సగటున ఏడాదికి 3500 కోట్ల చొప్పున 17500వేల కోట్ల వరకు ఖర్చు చేసే అవకాశం ఉందన్నారు.

**మరో 15 ఏళ్లు కూటమి అధికారంలో ఉంటుంది.. శ్రీరామ్.....**

కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండు పట్టాల మాదిరిగా సమ ప్రాధాన్యతతో నడుస్తున్నాయని పరిటాల శ్రీరామ్ అన్నారు. గతంలో సంక్షేమం చేస్తున్నామన్న ముసుగులో కిందిస్థాయి నుంచి పైదాకా అవినీతికి పాల్పడ్డారన్నారు. పెద్ద ఎత్తున కూటమినేతలు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి







- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అంకుశం న్యూస్అనంతపురం, జూన్ 24 :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పిసిఆర్ ఌ పిఓఏ చట్టంపై జిల్లా విజిలెన్స్ ఌ పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా ఎస్పీ పి.జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లా విజిలెన్స్ ఌ పర్యవేక్షణ కమిటీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన తన సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ కమీషన్ నుంచి వచ్చిన అర్జీలలో ఎన్ని అర్జీలపై చర్యలు తీసుకున్నారు అనేదానిపై వచ్చే సమావేశం నాటికి వివరాలు ఇవ్వాలన్నారు. సోషల్, బిసి వెల్ఫేర్ పరిధిలోని పాఠశాలల్లో సీట్లు పెంచాలని ఉన్నతాధికారులకు లేఖ రాయాలన్నారు. కొత్తగా రెండు మూడు హాస్టల్స్ మంజూరు కావడం జరిగిందని, అందులో ఒక పాఠశాలకు సంబంధించి అడ్మిషన్స్ తీసుకోవడం జరుగుతుందన్నారు. నూతన డివిఎంసి సభ్యులకు ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న స్టడీ సెంటర్ ఆధునికరణను ఎంపీ నిధుల ద్వారా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పుడున్న భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో ఉన్న గదుల్లో ఇతరులు ఉన్నారని, డివిఎంసి సభ్యులు దీనిపై విచారణ చేసి వివరాలు ఇవ్వాలన్నారు.

- ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద నమోదైన కేసులకు సంబంధించిన వివరాలను తెలిపారు. ఈ ఏడాది జనవరి నుంచి ఈనెల 15వ తేదీ వరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 84 నమోదు కాగా, అందులో 50 కేసులపై ఛార్జ్ సీటు దాఖలు చేయడం జరిగిందని, ఇతర కేసులు వివిధ దశల్లో ఉన్నాయని వివరించారు. 2021 నుంచి 721 ఎస్సీ, ఎస్టీ కేసులు రిజిస్టర్ కాగా, అందులో 50 కేసుల్లో మాత్రమే కౌంటర్ కేసులు రిజిస్టర్ అయ్యాయని, 6 శాతం మాత్రమే కౌంటర్ కేసులు అయ్యాయని వివరించారు. ఎస్పీ కార్యాలయంలో ఇచ్చే ప్రతి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) అర్జీలకు సంబంధించి అర్జిదారుడు సెల్ఫోన్ కు మెసేజ్ వెళుతుందని తెలిపారు. పిజిఆర్ఎస్ అర్జిదారుడికి రిసిప్ట్ అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

అనంతరం విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీని శాలువా కప్పి సన్మానించారు.

- ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ జెడి మరియు కమిటీ మెంబర్ సెక్రటరీ శ్రీనివాసరావు, అడిషినల్ ఎస్పీ మహబూబ్ బాషా, ఆర్డీఓలు వసంతబాబు, ఆర్బిఎస్కె శ్రీనివాస్, మార్క్ఫెడ్ డిఎం పెండేశ్వరి, డిసిఓ అరుణకుమారి, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, విజిలెన్స్ ఌ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిన్న పెద్దన్న, వెంకటేశులు, గడ్డం ముత్యాలప్ప, ముసలయ్య, తిరుపాలు, కృష్ణమూర్తి, వెంకటరమణ, డీఎస్పీలు శ్రీనివాస్, రవిబాబు, హౌసింగ్ పిడి శైలజ, జడ్పి సిఈఓ విజయలక్ష్మి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చిత్రావతి నదీ పరివాహక ప్రాంతంలో సుందరీకరణ పనులను పరిశీలించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**అంకుశం న్యూస్ పుట్టపర్తి జూన్ 25:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం లోని పుట్టపర్తి పట్టణం నందుఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని అధికారులకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పలు సూచనలు చేశారు.పుట్టపర్తి చిత్రావతి రోడ్డులో సుందరీకరణ పనులను శుక్రవారం మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరిశీలించారు. రోడ్డుకి ఇరువైపులా నాటిన పూల మొక్కలకు నీటినీ అందించి సంరక్షించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అలాగేచిత్రావతి నదిలో నెలకొన్న చెత్తాచెదారాన్ని , పారిశుధ్య వ్యర్థాలను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు.పుట్టపర్తి పట్టణంలో చెత్తాచెదారం పారిశుధ్యం నిత్యం తొలగించి సుందర పట్టపర్తి గా తీర్చిదిద్దాలని అధికారులను కోరారు.

# నిర్మాణ రంగంలో నాణ్యతపై ఎలాంటి రాజీపడవద్దు

**-- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



**అంకుశం న్యూస్, పుట్టపర్తి,జూన్ 25:** నిర్మాణ రంగంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నిర్మాణ రంగ సభ్యులకు సూచించారు.పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ఎదురుగా ఏర్పాటు చేసిన సాయి గంగపుత్ర బిల్డర్స్ అండ్ డెవలపర్స్ నూతన కార్యాలయాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్యాలయాన్ని పరిశీలించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నిర్మాణ సంస్థ ప్రతినిధులకు శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె మాట్లాడుతూ,ప్రజలు తమ జీవితకాల పొదుపులతో ఇళ్లు నిర్మించుకుంటారని, అందువల్ల నిర్మాణ సంస్థలు నాణ్యమైన సామగ్రిని ఉపయోగించి విశ్వసనీయ సేవలు అందించాలని సూచించారు.నిర్మాణ రంగంలో పారదర్శకత, నిబద్ధత,నాణ్యత ఉంటేనే ప్రజల విశ్వాసాన్ని పొందగలమన్నారు.పుట్టపర్తి ప్రాంత అభివృద్ధికి నిర్మాణ రంగం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్న ఆయన కొత్త కార్యాలయం ద్వారా సంస్థ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంస్థ యాజమాన్య ప్రజాప్రతినిధులు బెస్త చలపతి,బెస్త బయన్న , బిజెపి నాయకులు లాయర్ హరికృష్ణ, జ్యోతి ప్రసాద్ , సురేంద్ర ,సుధాకర్ టీడీపీ మహిళ నాయకురాలు మాధవి రాధా,భాగ్య ,లావణ్య, చెన్న కృష్ణమ్మ, రమణమ్మ కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు,స్థానికులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న హిందూపురం ఎంపీ సతీమణి కమలమ్మ



**అంకుశం న్యూస్,శ్రీ సత్యసాయి జిల్లా,జూన్:25:**పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం, మల సముద్రం పంచాయతీ,మాజీ సర్పంచ్ సువర్ణ అశ్వర్థ రెడ్డి కుమార్తె వివాహానికి పుట్టపర్తి పట్టణం,బీడుపల్లి అభయ ఆంజనేయస్వామి కళ్యాణ మండపం నందు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారధి సతీమణి బికే కమలమ్మ,యువ నాయకుడు బి కే సాయి కళ్యాణ్,అల్లుడు శశిభూషణ్ పటేల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కదిరి వైస్సార్సీపీ సమన్వయకర్త బి.ఎస్ మక్బూల్



**అంకుశం న్యూస్,శ్రీ సత్యసాయి జిల్లా,కదిరి నియోజకవర్గం,జూన్:25:** గురువారం కదిరి రూరల్ మండలం, ఎర్రదొడ్డి పంచాయతీ, మిటేనాయక్ తండా గోపాల్ నాయక్ కుమారుడు వెంకటేష్ నాయక్ వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కదిరి వైస్సార్సీపీ సమన్వయకర్త బి.ఎస్ మక్బూల్.ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ మణి కంఠ నాయక్,మాజీ ఎంపీపీ అమరనాథ్ రెడ్డి,రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి జైనుల్లా,జిల్లా అధికార ప్రతినిధి మధుసూదన్ రెడ్డి,వైస్సార్సీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన మంత్రి సవితమ్మ





**అంకుశం న్యూస్, గోరంట్ల, జూన్:** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాలపై రాష్ట్ర బీసీ సంక్షేమ,ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత,జౌళి శాఖ మంత్రి శ్రీమతి ఎస్.సవితమ్మ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ,ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు పార్టీ నాయకులు,బూత్ స్థాయి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మండలంలోని ప్రతి బూత్ పరిధిలో జరుగుతున్న ఎస్.ఐ.ఆర్ కార్యక్రమాల పురోగతిని బూత్ వారీగా సమీక్షించి,ఓటర్ల వివరాల నమోదు, మార్పులు,చేర్పులు, తొలగింపుల అంశాలపై ఆరా తీశారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని, ఎటువంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు.ప్రజలకు అవగాహన కల్పిస్తూ,ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,మండల స్థాయి బాధ్యులు,బూత్ కన్వీనర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఎస్.ఐ. ఆర్ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి అందరూ సమష్టిగా కృషి చేయాలని మంత్రి సవితమ్మ పిలుపునిచ్చారు.

## దివ్యాంగులకు మోటరైజ్డ్ వీల్ చైర్ల పంపిణీ

జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి జూన్ 25:** టింబక్టు కలెక్టివ్ సహకారంతో, హ్యుందాయ్ మోబిస్ ఆర్థిక సహాయంతో నియోమోషన్ సంస్థ రూపొందించిన 48 'నియో బోల్ట్' బ్యాటరీ వీల్ చైర్లను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ గురువారం స్థానిక రెవెన్యూ భవనంలో దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, సాధారణ వీల్ చైర్గాను, అవసరమైనప్పుడు స్కూటీగాను మార్చుకోగలిగే ఈ అత్యాధునిక పరికరాలు దివ్యాంగుల స్వాలంబనకు, వారు సులభంగా ప్రయాణించడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ సామాజిక బాధ్యత కార్యక్రమాన్ని చేపట్టిన హ్యుందాయ్ మోబిస్, టింబక్టు కలెక్టివ్, నియోమోషన్ సంస్థలను ఆయన అభినందించారు. ఈ ఎంపిక శిబిరానికి జిల్లా నలుమూలల నుండి దాదాపు 100 మంది దివ్యాంగులు హాజరయ్యారు. కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ ఏడీ అర్చన, నియోమోషన్ సహ వ్యవస్థాపకులు సిద్ధార్థ్, హ్యుందాయ్ మోబిస్ ప్రతినిధి సింధుజ, టింబక్టు కలెక్టివ్ ప్రోగ్రామ్ మేనేజర్లు శ్రీకాంత్, జయశ్రీ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2లో ఆధునీకరించిన డిస్పెన్సరీ ప్రారంభం



**అంకుశం న్యూస్ తిరుపతి జూన్ 25:** శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2లో ఆధునీకరించిన డిస్పెన్సరీని గురువారం ప్రారంభించింది. భక్తులకు అత్యవసర వైద్య సేవలు మరింత సమర్థవంతంగా అందించేందుకు డిస్పెన్సరీలో ఈసీజీ, ఆక్సిజన్ సదుపాయం, ఆధునిక వైద్య పరికరాలు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. నలుగురు వైద్యులు, 16 మంది పారామెడికల్ సిబ్బంది సేవలందించనుండగా, 24 గంటల అంబులెన్స్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుంది. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, సీఎంఓ డాక్టర్ కుసుమ కుమారి, ఎస్ఎంఓ డాక్టర్ సుహర్ లత, అశ్విని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వి. సుబ్బారెడ్డి, డాక్టర్ పద్మజ, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ఏఈవో మణి, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 28న జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం

- రండి! పోలియో వ్యాధిని తరిమికొడదాం..
- : డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి..

**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 25 :** – పోలియో నిర్మూలనకు కొన్ని అడుగుల దూరంలో ఉన్నామని, ఈనెల 28న జరుగునున్న పోలియో టీకాల కార్యక్రమం విజయవంతానికి కలిసి రావాలని అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈబి.దేవి పిలుపుఇచ్చారు. జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 28న ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా నగరంలోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించింది.

– ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలకు నూటికి నూరు శాతం మందికి పోలియో చుక్కలు వేసేందుకు వైద్య ఆరోగ్యశాఖ, శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, పురపాలక శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు. ఈనెల 28న పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. 0–5





సంవత్సరాల మధ్య వయసున్న 2,83,430 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు 5,247 మంది సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. గ్రామీణ, అర్బన్ ప్రాంతాలను కలుపుకుని మొత్తం 1,623 పోలింగ్ బూతులలో పోలియో చుక్కలు వేస్తారన్నారు. జన రద్దీ ప్రాంతాలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో పోలియో చుక్కలు వేసేందుకు 58 ప్రత్యేక బృందాలు, 68 మొబైల్ టీంలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకొన్నట్లు తెలిపారు. తొలిరోజు మిగిలిపోయిన చిన్నారులను గుర్తించేందుకు 29, 30వ తేదీల్లో గృహ సందర్శన కార్యక్రమాన్ని చేపట్టి, ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సిడిపిఓలు మరియు స్వచ్ఛంధ సంస్థలను సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారులను ఆదేశించామన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అవుతుందని, ఐదేళ్లలోపు పిల్లలందరినీ పోలియో బూత్లకు తరలించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిల్లాలోని వైద్యాధికారులందరికీ గురువారం జూమ్ మీటింగ్ ద్వారా శిక్షణతో పాటు సూచనలు, సలహాలు అందివ్వనున్నట్లు జిల్లా వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకాలు అధికారి ప్రసన్న భారతి, ప్రోగ్రాం అధికారి విష్ణుమూర్తి, మలేరియా అధికారి ఓబులు, డెమో అధికారి నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం లక్ష్యం

- ప్రముఖ సామాజిక వేత్త ఆకుల శ్రీనివాస్ పిలుపు

**అంకుశం న్యూస్ విజయవాడ, జూన్ 25:** మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం లక్ష్యంగా మనందరం పనిచేయాలని ప్రముఖ సామాజికవేత్త ఆకుల శ్రీనివాస్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆయన గురువారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. సమాజానికి వెన్నెముక వంటి యువత మాదకద్రవ్యాల (డ్రగ్స్) బారిన పడి తమ జీవితాలను, భవిష్యత్తును నాశనం చేసుకోవడం తీవ్ర ఆందోళన కరమని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో యువతలో డ్రగ్స్ వాడకం పెరగడం అనేది అత్యంత ప్రమాదకరమైనదన్నారు. చిన్నపాటి ఉత్సాహం లేదా స్నేహితుల ఒత్తిడితో మొదలైన ఈ అలవాటు, క్రమంగా ప్రాణాంతక వ్యసనంగా మారి, వ్యక్తిగత జీవితాలను, కుటుంబాలను ఛిద్రం చేస్తోందన్నారు.



మాదకద్రవ్యాల వాడకం వల్ల మానసిక స్థిమితం కోల్పోవడం, నాడీ వ్యవస్థ దెబ్బతినడం, అవయవాల వైఫల్యం ప్రాణాంతక వ్యాధుల బారిన పడటం జరుగుతుందని యువత గుర్తించాలని హితవు పలికారు. చదువుపై ఆసక్తి తగ్గడం, ఉద్యోగ అవకాశాలను కోల్పోవడం, ఆర్థిక ఇబ్బందులు, నేర ప్రవృత్తి పెరగడం వంటి తీవ్ర అంశాలు ఇందులో ఉన్నాయన్నారు. యువత ఈ వ్యసనాల్లో చిక్కుకోవడం వల్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తీవ్రమైన మానసిక వేదనకు గురవుతున్నారనీ ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. విద్యార్థులు, యువకులు, వారి తల్లిదండ్రులు ఈ దురాచారానికి వ్యతిరేకంగా అవగాహన పెంచుకోవాలన్నారు. "డ్రగ్స్ వద్దు – జీవితం ముద్దు" అన్న నినాదంతో మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే మనందరి లక్ష్యం కావాలన్నారు. నేటి యువతే రేపటి భావి భారత నిర్మాతలని, వారిని కాపాడుకోవడం మనందరి సామాజిక బాధ్యత అని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు.

# స్పెషల్ ఎంటెన్సీవ్ రివిజన్ ఓటు హక్కు సర్వేలో 2002 నిబంధనను ఉపసంహరించాలి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ సోనియా సీన,జిల్లా ఉపాధ్యక్షులు బ్యాళ్ల.ప్రసాద్

**అంకుశం న్యూస్ ఉరవకొండ జూన్ 25 :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటు హక్కు సర్వేలో 2002 సంవత్సరం కు సంబంధించిన నిబంధనను ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ సోనియా సేన జిల్లా ఉపాధ్యక్షులు బ్యాళ్ల.ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఉరవకొండలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ సర్ సర్వే లో ప్రజలు ప్రభుత్వం పెట్టిన నిబంధనలు తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాలలోనే వృద్ధులు సామాన్య ప్రజలు ఓటు హక్కు పొందకుండా గొడ్డలి పెట్టులా అభ్యంతరకరంగా ఉందన్నారు. ఓటు నమోదు కార్యక్రమాన్ని గ్రామ సభల ద్వారా, వార్డు సభల ద్వారా చేపట్టాలని డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగం కల్పించిన అత్యున్నతమైన ప్రాథమిక హక్కు ఓటును కాపాడుకోవడంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్వే సమగ్రంగా ఉండాలని,ప్రక్షాళన పద్ధతిగా, ప్రశాంతంగా జరగాలని,అంతే తప్ప జనంలో భయాందోళనలు సృష్టించకూడదన్నారు. భారతదేశంలో భారత ఎన్నికల సంఘం అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వంతో కుమ్మక్కై చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ కిరాతకమైన ప్రక్రియను ప్రవేశపెట్టారన్నారు.విచిత్రం ఏమిటంటే ఈ దుష్ట పన్నాగానికి సుప్రీంకోర్టు ఆమోదముద్ర వేసిందని, ఎన్నికల కమిషన్ తనకు రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన అధికారాలను దుర్వినియోగం చేసి ఓటర్ల జాబితాను పాలకవర్గానికి అనుకూలమైన రీతిలో సిద్ధం చేయడానికి నడుం కట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్ లాంటి ప్రక్రియ మునుపెన్నడూ చూడలేదని, చట్టరీత్యా ఈ ప్రక్రియకు ఆధారమే లేదన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ లోప భూయిష్టంగా ఉందని. ఇటీవల మొదటి, రెండవ దశ ఎన్నికల అనంతరం భారతదేశం వ్యాప్తంగా 6 కోట్ల 50 లక్షల ఓట్లు ఓటర్ల లిస్టు నుంచి తొలగించబడినట్లు పత్రికల ద్వారా, సోషల్ మీడియా ద్వారా కథనాలు వచ్చినాయన్నారు. మూడవ దశ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలతో కలిపి 16 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలలో సర్ కార్యక్రమం జూన్ 15 నుండి జూలై 14 వరకు బి ఎల్ వో లు, బి ఎల్ ఏ లు, ఇంటింటికి ఓటర్ నమోదు కార్యక్రమానికి వస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా అట్టహాసంగా ప్రారంభమైంది. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల సంఘం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, పైకి పారదర్శకత కోసం ఉద్దేశించినట్లు కనిపిస్తున్న, ఆచరణలో మాత్రం ఇది ఒక చేదు నిజంగా మారుతోందన్నారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పట్ల ఇప్పుడు అన్ని పార్టీల్లోనూ, సామాన్య ప్రజల్లోనూ, గంధర గోళం నెలకొన్నది. ప్రతిపక్షాలు ఈ విధానంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. మేధావులు సైతం దీనిని ఒక ఏకపక్ష నిర్ణయంగా అభివర్ణిస్తూ , రాజ్యాంగం కల్పించిన హక్కులకు విరుద్ధమైన రాజ్యాంగేతర వ్యవహారంగా పరిగణిస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ జరిగిన ఇతర రాష్ట్రాల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వమే రాజకీయంగా లబ్ధి పొందిందనే ఆరోపణలు ఉండటం, ఈ వ్యవహారం వెనుక ఉన్న అసలు ఉద్దేశాలపై అనుమానాలకు తావిస్తోందన్నారు. ఒక సర్వే ప్రకారం జనాభాలో 11 శాతం మంది అంటే సుమారు 15 కోట్ల మంది 2020 – 21 నాటికి ఉపాధి సంబంధిత కారణాలవల్ల తమ పుట్టిన రాష్ట్రాలను వదిలి వెళ్లారు. గ్రామీణ ప్రాంత ప్రజలు వలస కార్మికులు, దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, నిరక్షరాస్యులైన పౌరులు, వివాహం తర్వాత అడ్రస్ మారే మహిళలు, సంచార జాతుల ప్రజలు ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఏపీలో భారీ స్థాయిలో ఓటర్ల పరిశీలన పౌరులపై పెను భారంగా మారనున్నదని,రాష్ట్రంలోని మొత్తం 4, 16,18,359 మంది ఓటర్లలో ఇప్పటికే 2,68,86,239 మందికి 2002లో జరిగిన ఎస్ ఐ ఆర్ ఓటర్ల జాబితాలో మ్యాపింగ్ పూర్తి చేశారు. మీ ద్వారా అనంతపురం జిల్లాలో ( కలెక్టర్) 68% 2002 ప్రామాణికంగా తీసుకొని మ్యాపింగ్ జరిగినట్టు పత్రికల ద్వారా సమాచారం ఉందన్నారు. కళ్యాణ్ దుర్గం లో 81 వేల ఓట్లు మిస్ మ్యాచింగ్ జరిగినట్టు పౌర సమాజం ద్వారా తెలిసిందని,2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఓట్ల ద్వారా



అధికారంలోకి రావడం జరిగిందని. 2024 ను ఎందుకు ప్రామాణికంగా తీసుకోలేదో అర్థం కాలేదన్నారు. అయినా 2024 ఓట్లను ప్రామాణికంగా తీసుకోకపోవడంలో కుట్ర దాగి ఉంది. ఓటర్ల సవరణ ప్రక్రియ 1951 నుండి ప్రతి 20 సంవత్సరాలకు ఒక మారు చేపట్టినప్పటికీ ఏనాడు డాక్యుమెంట్ అడగలేదు. 2002 నాటి జాబితా మహిళల పాలిట శాపంగా మారింది. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో అత్యంత వివాదాస్పదమైన అసంబద్ధమైన అంశం ఏమిటంటే, ఈ మ్యాపింగ్ అంతా రెండు దశాబ్దాల క్రితం నాటి 2002 ఓటర్ లిస్ట్ ఆధారంగానే జరగడం దురదృష్టకరం. 2002 సంవత్సరం తర్వాత పెళ్లి చేసుకొని అత్తగారి ఊరికి వెళ్ళిన మహిళలకు ఈ నిబంధన ఒక పెద్ద తలనొప్పిగా, శాపంగా మారింది. ఇప్పుడు తమ పుట్టిన ఊరికి వెళ్లాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడింది. ఓటు హక్కు అనేది పౌరులకు భారత రాజ్యాంగం ప్రసాదించిన అత్యున్నత ప్రాథమిక హక్కు. ఓటర్ల జాబితా సవరణ కోసం రెండు దశాబ్దాల క్రితం నాటి కాగితాల కోసం పౌరులను వీధుల పాలు చేయడం ఒక ఏకపక్ష అప్రజాస్వామిక నిర్ణయం. ఓటర్ల జాబితాను ఒక నిర్దిష్ట రాజకీయ అజెండా కోసం , ప్రతిపక్షాల ఓట్లను గల్లంతు చేయడానికి వాడుకుంటున్నారా అన్న అనుమానం సామాన్య ప్రజలలో కలగడం సహజం. కావున జిల్లా కలెక్టర్ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలతో మరొక మారు సమావేశాన్ని ఏర్పాటు చేసి పారదర్శకంగా, సరళమైన, అందరికీ ఆమోదయోగ్యమైన, విధానాన్ని ఓటర్ల ప్రక్రియను నిష్పక్షపాతంగా, రాజకీయాలకతీతంగా చేపట్టవలసిందిగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు అబ్బాస్, ఉరవకొండ పట్టణ అధ్యక్షులు టి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో వివాహానికి హాజరైన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**అంకుశం న్యూస్,పుట్టపర్తి,జూన్: 25:**పుట్టపర్తి మండలం ఎనుములపల్లికి చెందిన గుట్లపల్లి సుబ్రమణ్యం కుమార్తె సాయినవీత వెడ్స్ శివకుమార్ల వివాహ మహోత్సవం గురువారం పుట్టపర్తిలోని సాయి ఆరామంలో ఘనంగా జరిగింది.ఈ వివాహ వేడుకకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, వారి దాంపత్య జీవితం ఆనందంగా,ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.కుటుంబ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.



## ముస్లిం సోదరులకు మొహర్రం శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లి

**అంకుశం న్యూస్ పుట్టపర్తి జూన్ 25:** త్యాగానికి, కరుణకు ప్రతీక అయిన మొహర్రం పండుగను పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లా ముస్లిం సోదరులందరికీ జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ గారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మొహర్రం పండుగ సమాజంలో శాంతి, కరుణ, మరియు త్యాగ నిరతిని చాటిచెబుతుందని పేర్కొన్నారు. ప్రవక్త మహమ్మద్ మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ ఈ దినాన్ని జరుపుకుంటారని తెలిపారు.జిల్లాలోని ప్రజలందరూ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ, ఈ పండుగను శాంతియుత వాతావరణంలో, సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.


శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.11 లక్షల విరాళం

**అంకుశం న్యూస్ తిరుమల జూన్ 25:** శ్రీవారి భక్తులకు నిత్యం ఉచితంగా అన్నప్రసాద సేవలను అందిస్తున్న టీటీడీ ఆధ్వర్యంలోని ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు గురువారం రూ.11 లక్షల విరాళం అందింది. బెంగుళూరుకు చెందిన హైషాని ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ విరాళాన్ని అందించింది. ఈ మేరకు విరాళం డీడీని తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్. వెంకయ్య చౌదరికి సంస్థ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, సంస్థ ప్రతినిధి శ్రీ రాఘవేంద్ర, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## వర్షాల కోసం ప్రత్యేక పూజలు

- ఫోటో: ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**అంకుశం న్యూస్ ఉరవకొండ జూన్ 25 :** ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రోజులు గడుస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో వజ్రకరూరు మండల కేంద్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని కోరుతూ గ్రామస్థులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల రామాంజనేయులు ఆధ్వర్యంలో గ్రామంలోని గ్రామదేవత బొడ్రాయికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి వర్షాలు కురవాలని ప్రార్థించారు. గ్రామంలోని రైతులు, పెద్దలు, పెద్ద సంఖ్యలో పాల్గొని పంటలు బాగా పండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని దేవతను వేడుకున్నారు. ఈ సందర్భంగా బాల రామాంజనేయులు మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ ఇప్పటికే అదును దాటుతున్నప్పటికీ వర్షాలు లేకపోవడం రైతులకు తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. వర్షాధార పంటల సాగుపై ఆధారపడిన రైతులు విత్తనాలు సిద్ధం చేసుకున్నప్పటికీ వర్షాభావం కారణంగా సాగు పనులు ప్రారంభించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వ్యవసాయం ప్రధాన జీవనాధారంగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో వర్షాల లేమి ప్రభావం తీవ్రంగా కనిపిస్తోందని, పంటల సాగు ఆలస్యం కావడం వల్ల రైతుల ఆర్థిక పరిస్థితిపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. అందువల్ల రైతాంగం సుఖశాంతులతో ఉండాలని, చెరువులు, కుంటలు నిండాలని, భూగర్భ జలాలు పెరగాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు.



## శ్రీనివాసమంగాపురం ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాల కల్పనకు చర్యలు

ఏఎస్ఐ అనుమతులతో అభివృద్ధి పనులు చేపడతాం : టీటీడీ జేఈవో డాక్టర్ ఏ. శరత్

**అంకుశం న్యూస్ తిరుపతి జూన్ 25:** పురాణ ప్రసిద్ధి గాంచిన శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు టీటీడీ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఈ మేరకు టీటీడీ జేఈవో డాక్టర్ ఏ. శరత్ గురువారం ఆలయాన్ని సందర్శించి భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) అధికారులతో కలిసి ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, భారత పురావస్తు శాఖ ఆధీనంలోని ఈ ప్రాచీన ఆలయంలో చేపట్టే ప్రతి అభివృద్ధి పనికి ఏఎస్ఐ అనుమతి తప్పనిసరి అని తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా చేపట్టగల అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి, పురావస్తు శాఖ సూచనల మేరకు ప్రతిపాదనలు సమర్పించి అనుమతులు పొందనున్నట్లు వెల్లడించారు.





**భక్తుల సౌకర్యాలే లక్ష్యం**

తాగునీటి సౌకర్యాల మెరుగుదల, క్యూ లైన్ల అభివృద్ధి, మెట్ల మరమ్మతులు, యాగశాల నిర్మాణం అనంతరం పోటు నిర్మాణం వంటి పలు అభివృద్ధి పనులను గుర్తించినట్లు తెలిపారు. భక్తుల రాకపోకలకు మరింత సౌలభ్యం కల్పించేలా క్యూ లైన్లను సమతలీకరించి ఒకే విధమైన ఆకృతిలో తీర్చిదిద్దేందుకు ఏఎస్ఐ అధికారులు సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.

అదేవిధంగా కళ్యాణమండపం, ఆలయ ప్రాంగణంలోని ఇతర సౌకర్యాల అభివృద్ధికి సంబంధించి సమగ్ర నివేదిక సిద్ధం చేసి పురావస్తు శాఖతో సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అనుమతులు రాగానే వేగంగా పనులు

అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతులు లభించిన వెంటనే వాటిని వేగంగా పూర్తి చేసి భక్తులకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని జేఈవో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఈ.మనోహరం, సీపీఆర్వో డా. పి. రవి, అడిషనల్ హెల్త్ ఆఫీసర్ డా. సునీల్, ఏఈవో గోపినాథ్, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.